పార్కింగ్ కాంప్లెక్స్‌లకు మోక్షమెపుడు?

- పనులకు శంకుస్థాపన జరిగి ఆరేళ్లు పైనే
- 42 చోట్ల నిర్మించాలని భావించిన జీహెచ్ఎంసీ
- స్థలాల కోసం ఇప్పటికీ బల్దియా అన్వేషణ
- నాంపల్లిలో నిర్మిస్తోన్న కాంప్లెక్స్ ఎప్పుడు పూర్తయ్యేనో?
- నాంపల్లిది పూర్తవదు...
- కొత్త వాటికి స్థలాలు దొరకవు!
- మెట్రో ఎఫెక్ట్‌తో కొవిడ్ తర్వాత ముందుకురాని కంపెనీలు

హైదరాబాద్ బ్యూరో, ఆంధ్రప్రభ : గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో పార్కింగ్ సమస్యలు అందరికీ తెలిసిందే. పటాన్‌చెరుతో మొదలుపెడితే హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్ వరకు, బోడుప్పల్ నుంచి గచ్చిబౌలి వరకు నాలుగు దిక్కులా ఎక్కడచూసినా ట్రాఫిక్ సమస్యను ఎదుర్కోవలసిందే. దీనంతటికి వ్యక్తిగత వాహనాల సంఖ్య పెరగడం ఒకటైతే... వాటిని పార్క్‌చేసేందుకు సరైన స్థలం లేక రోడ్లపైనే పార్క్ చేస్తుండడంతో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా వస్తోన్న సంగతిని అందరూ అనుభవించే ఉంటారు. ఈ సమస్యను తీర్చేందుకే జీహెచ్ఎంసీ 42 చోట్ల పార్కింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించాలని నిర్ణయించింది.. అది కూడా ఆరేళ్లు దాటింది. అయితే, నాంపల్లిలో నిర్మించేందుకు అన్నీ రెడీచేసి నిర్మిస్తున్న పార్కింగ్ కాంప్లెక్స్ ఆరేళ్లు గడుస్తున్నా ముందుకు సాగడంలేదు. ప్రతిష్టాత్మకంగా నాంపల్లిలో ఏర్పాటు చేసిన పార్కింగ్ కాంప్లెక్స్ శంకుస్థాపన చేసి ఆరేళ్లు గడుస్తున్నా ఇంకా పనులు పూర్తి కాలేదు. ఇదే సమయంలో మరిన్ని పార్కింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి జీహెచ్ఎంసీకి చెందిన 42 చోట్ల ఏర్పాటు చేయాలని నిర్ణయించినా ఎలాంటి ముందడుగులేదు. గత కొన్ని రోజులుగా అంటే ఈ సంక్రాంతి సెలవులను పక్కన బెడితే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యలు విపరీతంగా పెరగుతున్నాయి. ఇందుకు ఈ ఏడాది కాలంలోనే వ్యక్తిగత వాహనాల సంఖ్య భారీగా పెరిగినట్టు సమాచారం. ఇక వీటితో పాటు పార్కింగ్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ముఖ్యంగా మెట్రోస్టేషన్ల వద్ద వాహనాలు నిలిపేందుకు చోటు చాలడం లేదు. ఇలాంటిసమస్యల పరిష్కారం కోసం నాంపల్లిలో మొదటిసారి బహుళంతస్తుల అత్యాధునిక ఆటోమేటెడ్ పార్కిం గ్ సముదాయం నిర్మాణం జరుగుతోంది. నిర్మాణపనులు పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. అయితే, ఆల్రెడీ మొదలెట్టిన కాంప్లెక్స్ నిర్మాణ పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయని జీహెచ్ఎంసీ పెద్దలు అడగడం లేదు అంటే ఈ కాంప్లెక్స్‌ల నిర్మాణంపై జీహెచ్ఎంసీ పెద్దగా పట్టింపులేనట్టుగా ఉందనే ప్రశ్న తలెత్తుతోంది.

ఆలస్యానికి కారణాలివి.. ! : హైదరాబాద్ మెట్రోరైలు సంస్థకు చెందిన నాంపల్లిలోని దాదాపు అర ఎకరం విస్తీర్ణంలో అత్యాధునిక బహుళంతస్తుల పార్కింగ్ సముదాయం పనులకు 2018 సెప్టెంబరు 8న భూమిపూజ చేశారు.పీపీపీ భాగస్వామ్యంతో గాంధీభవన్, నాంపల్లి మెట్రో స్టేషన్ మధ్య పార్కింగ్ సముదాయం పనులు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో..రెండు నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నోవమ్ పేరుతో పీపీపీ పద్ధతిలో టెండర్‌ను దక్కించుకు న్నాయి. ఇందుకు జర్మన్ సాంకేతికతతో రూ. 60 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టేందుకు ముందుకొచ్చి 9 నెల్లో పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామని ప్రకటించాయి. అయితే అప్పటి నుంచి ఇప్పటికీ అంటే ఆరేళ్లు దాటినా ఇంకా నిర్మాణం పూర్తికాలేదు. ఇది పూర్తయి ఉంటే నగరంలోనే మొదటిసారి ఈ తరహా పార్కింగ్ కాంప్లెక్స్‌గా పేరొందేది. అయితే ఈ పార్కింగ్ కాంప్లెక్స్ పూర్తయి ఉంటే...ఈ కార్ల పార్కింగ్ సముదాయంలో ఏకకాలంలో 250 కార్లు, 100 ద్విచక్రవాహనాలను నిలుపవచ్చని తెలుస్తోంది. వాహనం నిలిపితే ఆటోమేటిక్‌గా ఖాళీ ఉన్న పార్కింగ్ ప్రదేశానికి కారును తీసుకెళ్తుంది. ఈ తరహా విధానం సిటీలో కొన్ని బడా ప్రైవేటు సంస్థల్లో ఉన్నాయి. ఇంత పెద్ద స్థాయిలో రావడం ఇదే మొదటిసారి. ఈ సముదాయంలో కింది ఐదు అంతస్తుల్లో రెస్టారెంట్లు, ఫుడ్‌కోర్టులు ఉంటాయి. పై అంతస్తుల్లో వాహనాల పార్కింగ్ ఉంటుంది. అయితే నాంపల్లిలో మొదటి పీపీపీ పార్కింగ్ సముదాయాన్ని నిర్మించి.. సిటీలో ఇతర ప్రాంతాలలో మరిన్ని నిర్మించాల నేది నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ ఆలోచన. అందుకోసం జీహెచ్ఎంసీకి చెందిన 42 స్థలాలను అన్వేషించి నా.. వాటి ఎంపికలో ఎలాంటి ముందడుగు పడలేదు. కోవిడ్ అనంతరం పీపీపీలో చేపట్టేందుకు నిర్మాణ కంపెనీలు ఆసక్తి చూపడం లేదని తెలిసింది. దీంతో ఒక్కటి కూడా మొదలుకాలేదు. రానీ కొవిడ్ ఇష్యూ ముగిసి ఇంత కాలం అయి నా... ఎక్కడా ఈ అంశం ప్రస్తావన ఇటు ప్రభుత్వాల్లో గాని, అటు జీహెచ్ఎంసీలో కనిపించలేదు.

గాలిపటాలు ఎగరవేసిన యువత

గాలిపటాలు ఎగరవేస్తున్న మిర్చి టింకు

కర్మన్‌ఘాట్, జనవరి 15 (ఆంధ్రప్రభ) : సంక్రాంతి పండగ సందర్భంగా చంపాపేట, హస్తినాపూర్, లింగోజిగూడ డివిజన్ పరిధిలో యువకులు, చిన్నారులు, పెద్దలు సైతం గాలిపటాలు ఎగురవేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. చంపపేట్ డివిజన్ పరిధిలోని దుర్గాభవాని నగర్‌లో నిషికాంత్‌రెడ్డి నివాసం పైన ఆర్నవరెడ్డి దీక్షిత్ రెడ్డి గాలిపటాల ఎగరవేశారు. లింగోజిగూడ డివిజన్ పరిధిలో మిర్చి టింకు తదితరులు గాలిపటాల ఎగరవేశారు.

గాలిపటాలు ఎగురవేస్తున్న చిన్నారులు

రానున్న రంజాన్‌ను పురస్కరించుకుని

మీనా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మూడు నెలల పాటు ఉచిత వైద్య శిబిరం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రానున్న పవిత్ర రంజాన్ మాసంలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు మీనా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తోంది. వచ్చే మూడు నెలల పాటు ఈ శిబిరాలు కొనసాగుతాయి. నిరుపేద రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు, వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ హిదాయతుల్లా ఖాన్ వెల్లడించారు. గత సోమవారం నుంచి ప్రారంభమైన ఈ శిబిరాలు రంజాన్ పండుగ వరకు కొనసాగుతోందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రానున్న మూడు నెలలపాటు ఈ శిబిరంలో ఉపవాసదీక్షలు, ఆరోగ్య సంబంధిత సమస్యలపై అనుభవజ్ఞులైన వైద్యులతో ఉచిత సలహాలు, సేవలు అందించనుందన్నారు. ఇందులో జనరల్ మెడిసిన్, డయాబెటిస్, బీపీ, ఆర్థోపెడిక్స్, పల్మనాలజీ, ఈఎన్టీ, డెంటల్ కేర్, గైనకాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, కిడ్నీ వ్యాధులు తదితర ఆరోగ్యసమస్యలపై చికిత్సజరగనుందని తెలిపారు. ఈ సేవలు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కొనసాగుతాయని వెల్లడించారు. ఆసక్తి గల రోగులు రాజేందర్ నగర్‌లోని మీనా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అందించే ఉచిత మెగా వైద్య శిబిరం ద్వారా అవసరమైన ఉచిత చికిత్స పొందాలని ఆయన తెలిపారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే నేర్పుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం చేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **30 జనవరి, 2025**న మ॥**03.00**గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

క్ర. సం.	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	వెల్లించవలసిన మొత్తం
1.	జూబ్లీహిల్స్	103942512433	కడియాల ఎస్ దీపక్	కేరాఫ్ కడియాల వెంకట శ్రీహరి	ఫ్లాట్ నెం. 103, ప్రశాంత టవర్స్, కెపిహెచ్‌బి కాలనీ ఫేజ్ 6, నకోడ జ్యూవెలర్స్ ఎదుట, కూకట్‌పల్లి, మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ 500072	22-07-2024	202,036.02
2.	జూబ్లీహిల్స్	103942512208	ఎం. సద్గుణ	కేరాఫ్ పోతులు సరోజ	1 40 రాయదుర్గ్, శేరిలింగంపల్లి, గోల్కొండ, హైదరాబాద్, తెలంగాణ- 500008	01-07-2024	106,668.31
3.	జూబ్లీహిల్స్	103942512596	ఎం. సద్గుణ	కేరాఫ్ పోతులు సరోజ	1 40 రాయదుర్గ్, శేరిలింగంపల్లి, గోల్కొండ, హైదరాబాద్, తెలంగాణ- 500008	06-08-2024	150,982.79
4.	జూబ్లీహిల్స్	103942511930	ఎం. సద్గుణ	కేరాఫ్ పోతులు సరోజ	1 40 రాయదుర్గ్, శేరిలింగంపల్లి, గోల్కొండ, హైదరాబాద్, తెలంగాణ- 500008	10-06-2024	367,730.59
5.	జూబ్లీహిల్స్	103942511466	పగిడిమరి రాకేష్	కేరాఫ్ పగిడిమరి వెంకన్న	8 2 21 ఎ, పంజాగుట్ట, ప్రతాప్‌నగర్, భైరతాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500073	11-05-2024	255,487.04
6.	జూబ్లీహిల్స్	103942511723	కొక్కొండ ఎస్ రెడ్డి	తండ్రి కె బాల్ రెడ్డి	11 3 292 39 ఎ మరియు బి, ఫ్లాట్ నెం. ఎఫ్3, పార్కిగుట్ట, సాయినాథ్ అపార్ట్‌మెంట్స్, శ్రీనివాస్ నగర్, సికింద్రాబాద్, హైదరాబాద్,తెలంగాణ-500061	24-05-2024	507,621.62
7.	జూబ్లీహిల్స్	103942511744	కొక్కొండ ఎస్ రెడ్డి	తండ్రి కె బాల్ రెడ్డి	11 3 292 39 ఎ మరియు బి, ఫ్లాట్ నెం. ఎఫ్3, పార్కిగుట్ట, సాయినాథ్ అపార్ట్‌మెంట్స్, శ్రీనివాస్ నగర్, సికింద్రాబాద్, హైదరాబాద్,తెలంగాణ-500061	27-05-2024	502,566.99
8.	జూబ్లీహిల్స్	103942512766	బుడుపు జనార్ధన్	తండ్రి రామాంజనేయులు	1-10-74/జి/హెచ్, చికోటి గార్డెన్స్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ- 500016	23-08-2024	273,953.26
9.	జూబ్లీహిల్స్	103942511439	కోటగిరి సాయినాథ్	తండ్రి కోటగిరి	11-2-553/1/ఎ, అఫ్జాపుర, కట్టమైసమ్మ గుడి దగ్గర, నాంపల్లి, హైదరాబాద్, తెలంగాణ-500001	09-05-2024	210,876.64
10.	జూబ్లీహిల్స్	103942511415	ఎర్రగుంట దివ్య	తండ్రి యర్రగుంట సూరజ్	5-2/6/1, అయ్యప్పనగర్, అంబేద్కర్ విగ్రహం, రాంపల్లి, రాంపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ- 501301.	08-05-2024	206,349.64
11.	జూబ్లీహిల్స్	103942511445	కల్యాటిస్ ఎం కుమార్	తండ్రి కల్యాటిస్ కిషన్	11-2-553/1/ఎ, హబీబ్‌నగర్, నాంపల్లి, అఫ్జాపుర, హైదరాబాద్, తెలంగాణ-500001	10-05-2024	88,983.16
12.	జూబ్లీహిల్స్	103942511659	ఇ ఎం గౌడ్	తండ్రి నర్సింలు గౌడ్ ఈడిగి	ఇం.నెం. 2-281, సాయినగర్ కాలనీ, మియాపూర్, ఓల్డ్ హఫీజ్‌పేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ-500049	21-05-2024	122,651.17
13.	జూబ్లీహిల్స్	103942511768	నల్లగొండ యు కుమార్	తండ్రి ఎన్ శ్రీనివాసులు	3-6-384, చింతలకుంట, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ- 500074	29-05-2024	119,334.22
14.	జూబ్లీహిల్స్	103942512020	కావేటి ధనశేఖర్	తండ్రి గపాల్	16-1-101/1, పూసల బస్తీ, వెంకటేశ్వర గుడి దగ్గర, సైదాబాద్, హైదరాబాద్, తెలంగాణ 500059	15-06-2024	175,507.06
15.	జూబ్లీహిల్స్	103942512222	నదీం అన్వర్	తండ్రి సయీద్	8-1-398/పిఎం/403, పారమౌంట్ హిల్స్, అయోషా మసీద్ దగ్గర, గోల్కొండ, టోలిచౌకి, హైదరాబాద్, తెలంగాణ- 500008	02-07-2024	339327.54
16.	జూబ్లీహిల్స్	103942512347	అస్సంద్ ముఫాకం	తండ్రి సులేమాన్ ఆసీఫ్	8-1-398/పిఎం/403, పారమౌంట్ హిల్స్, తెలంగాణ, గోల్కొండ, టోలిచౌకి, హైదరాబాద్-500008	12-07-2024	307,493.19
17.	జూబ్లీహిల్స్	103942512706	మనోహర్ కీర్	తండ్రి చోటురాంఖీర్	ఇం.నెం. 11-334, సంజయ్‌గాంధీ నగర్, కుత్బుల్లాపూర్, షాపూర్‌నగర్, కెవి రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ- 500055	17-08-2024	119,229.00
18.	జూబ్లీహిల్స్	103942512575	మనోహర్ కీర్	తండ్రి చోటురాంఖీర్	ఇం.నెం. 11-334, సంజయ్‌గాంధీ నగర్, కుత్బుల్లాపూర్, షాపూర్‌నగర్, కెవి రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ- 500055	03-08-2024	178,560.19
19.	జూబ్లీహిల్స్	103942512447	మనోహర్ కీర్	తండ్రి చోటురాంఖీర్	ఇం.నెం. 11-334, సంజయ్‌గాంధీ నగర్, కుత్బుల్లాపూర్, షాపూర్‌నగర్, కెవి రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ- 500055	23-07-2024	229,769.84
20.	జూబ్లీహిల్స్	103942512489	గంటల ఎం రెడ్డి	తండ్రి జి రాజారెడ్డి	ఇం.నెం. 5-5-15, ఫ్లాట్ నెం. 308, సాయిసదన్ అపార్ట్‌మెంట్, కూకట్‌పల్లి, సంగీత్‌నగర్, మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ- 500072	26-07-2024	212,458.19
21.	జూబ్లీహిల్స్	103942512685	సబావత్ ఎం నాయక్	తండ్రి సబావత్ బద్రు	బ్లాక్ 30, రూం 21, రాజీవ్ గృహకల్ప, ఫేజ్-1, పల్లెచెరువు, లక్ష్మీగూడ, రాజేంద్రనగర్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ- 500005.	14-08-2024	603,333.73
22.	జూబ్లీహిల్స్	103942512767	బోజెడ్ల ఎస్ తేజ	తండ్రి బి రవితేజ	7-8-294/1, గౌతంనగర్, తిరుమలగిరి ఫిరోజ్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ -500011	23-08-2024	600295.99
23.	జూబ్లీహిల్స్	103942512791	అన్నవరపు వి బ్రహ్మయ్య	తండ్రి అన్నవరపు సింగయ్య	ఇం.నెం. 49- 128/17/హెచ్/2, కల్పనా సొసైటీ, రోడ్డు నెం.14, గణేష్‌నగర్, పుష్పా ఎన్‌క్లేవ్ దగ్గర, చింతల్, కుత్బుల్లాపూర్, మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ- 500054	27-08-2024	865,085.86
24.	జూబ్లీహిల్స్	103942512859	మేద ఆర్ కుమార్	తండ్రి యేడుకొండలు	ఇం.నెం. 1-10-1/255/175, సాయినగర్ కాలనీ, సికింద్రాబాద్, కుషాయిగూడ, కాప్రా హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ- 500062.	02-09-2024	209,523.89
25.	జూబ్లీహిల్స్	103942512899	మేడోజి తిరుమల	తండ్రి పోలోజు బ్రహ్మయ్య	10-222, జయప్రకాష్‌నగర్ కాలనీ, హయత్‌నగర్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ- 501505	04-09-2024	82,366.91
26.	జూబ్లీహిల్స్	103942512945	అన్నవరపు శ్రీనివాస్	తండ్రి ఎ చిరంజీవి	3-3-76/88, చైతన్య విలాస్, రాజేంద్రనగర్, హైదర్‌గూడ, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ-500048	09-09-2024	137,233.46
27.	జూబ్లీహిల్స్	103942512940	పున్న నవీన్	తండ్రి పున్న రాఘవయ్య	ఫ్లాట్ నెం.401, ప్రకృతి పోర్ట్ వ్యూ, నలందానగర్, వీధి నెం.8, ప్లాంట్ డాక్టర్స్ కాలనీ, రాజేంద్రనగర్, హైదర్‌గూడ, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ, 500048	09-09-2024	159,925.60

మిగతా 3లో